నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY , DECEMBER 3, 2023 | KARIMNAGAR | పేజీలు : 12 PAGES



కరీంనగర్: ఎస్సారార్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

- 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 24.56 లక్షల ఓట్లు పోల్
- నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు
- ఒక్కో చోట 14 టేబుళ్లు.. పోలింగ్ కేంద్రాలను బట్టి రౌండ్ల సంఖ్య
- ఉదయం 8 గంటల నుంచే కౌంటింగ్ మొదలు
- ముందుగా పోస్టల్ బ్యాలెట్.. 8.30 గంటల నుంచి ఈవీఎంలు
- మధ్యాహ్నం కల్లా తేలనున్న భవితవ్యం
- కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
- అంతటా ఉదయం 6 నుంచి రేపటి ఉదయం 6 గంటల దాకా 144 సెక్షన్
- ఓటరు తీర్పుపై ఎడతెగని ఉత్కంఠ
- నేటితో అన్ని అంచనాలకూ తెర

# నేడే కౌంటింగ్

మరి కొద్ది గంటల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

..మధ్యపేజీలో



కరీంనగర్: ఎస్సారార్ కళాశాల కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన టేబుళ్లు

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆదివారం ఉదయం 8 గంటల నుంచే ప్రారంభించనుండగా, అన్ని జిల్లాల్లోనూ ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ విధించింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసింది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ముందుగా పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత ఈవీఎంల కౌంటింగ్ చేయనున్నారు. నియోజకవర్గాల వారీగా 14 టేబుళ్లను ఏర్పాటు చేయగా, రౌండ్ల వారీగా ఫలితాలు వెలువడనున్నాయి. అత్యధికంగా 28 రౌండ్లు కరీంగనర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరగనున్నాయి. మధ్యాహ్నం వరకు అభ్యర్థుల భవితవ్యం తేలిపోనున్నది. అయితే, రెండు రోజులుగా వస్తున్న ఎగ్జిట్ పోల్స్ నిజం అవుతాయా..? లేక నిశబ్ద పోలింగ్ అంచనాలను తారుమారు చేస్తుందా..? అన్న ఉత్కంఠకు కొద్ది గంటల్లో తెరపడనున్నది.

- కరీంనగర్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

**నియోజకవర్గాల వారీగా మొత్తం, పోలైన ఓట్ల వివరాలు**

| నియోజకవర్గం | అభ్యర్థుల సంఖ్య | పోలైన ఓట్లు | కౌంటింగ్ రౌండ్లు |
|---|---|---|---|
| కరీంనగర్ | 27 | 2,24,504 | 28 |
| చొప్పదండి | 14 | 1,81,194 | 24 |
| మానకొండూర్ | 10 | 1,84,413 | 23 |
| హుజూరాబాద్ | 22 | 2,07,609 | 22 |
| హుస్నాబాద్ | 19 | 2,05,017 | 22 |
| జగిత్యాల | 15 | 1,74,584 | 19 |
| ధర్మపురి | 15 | 1,79, 271 | 20 |
| కోరుట్ల | 15 | 1,82,140 | 19 |
| పెద్దపల్లి | 17 | 2,07,397 | 21 |
| రామగుండం | 23 | 1,51,865 | 19 |
| మంథని | 21 | 1,95,635 | 21 |
| సిరిసిల్ల | 21 | 1,88,202 | 21 |
| వేములవాడ | 16 | 1,74,315 | 19 |



సిరిసిల్ల రూరల్: బద్దెనపల్లి కౌంటింగ్ కేంద్రంలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం
- కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

.. 10లో

## జూడో సంగ్రామానికి సుల్తానాబాద్ రెడీ

- ఈ నెల 5,6 తేదీల్లో రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు
- వివిధ ప్రాంతాల నుంచి 300 మంది రాక

.. 2లో



# అతివలే అంతిమ నిర్ణేతలు

- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా చైతన్యం
- పురుషులకు మించి ఓటు హక్కు వినియోగం
- రామగుండం మినహా 12 నియోజకవర్గాల్లో 93,874 ఓట్లు అధికం
- కోరుట్లలో అత్యధికం

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అతివలే అంతిమ నిర్ణేతలు కానున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చైతన్యం చూపారు. పురుషుల కంటే ఎక్కువగా 93,874 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఒక రామగుండం నియోజకవర్గం మినహా మిగతా అన్ని చోట్లా వారే అధికంగా ఓటు వేయడంతో ఈ ఫలితాల్లో మహిళలే కీలకం కాబోతున్నారు.

- కరీంనగర్, డిసెంబర్ 2 ( నమస్తే తెలంగాణ ప్రతినిధి)



తిమ్మాపూర్ మండలం పర్లపల్లిలో మోడల్ పోలింగ్ స్టేషన్‌లో స్లిప్పలను చూపుతున్న మహిళలు

..మధ్యపేజీలో